# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక


ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 09 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 185 పేజీలు 08 వెల : 6/-


# ఢిల్లీలో కమలం

కేజ్రీవాల్, సిసోడియా సహా పలువురు నేతలు






ఢిల్లీలో ఆప్‌ను మట్టి కరిపించిన బీజేపీ
26 ఏళ్ల తర్వాత మళ్లీ అధికార పీఠంపైకి
8 సీట్ల నుంచి ఏకంగా 48 స్థానాల్లో విజయం
22 సీట్లకే పరిమితమైన ఆమ్ ఆద్మీ పార్టీ
సున్నా'తో హ్యాట్రిక్ సాధించిన కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. మొత్తం 70 స్థానాలున్న శాసనసభలో బీజేపీకి 48 సీట్లు రాగా అధికార ఆప్ 22 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ వరుసగా మూడోసారి కూడా ఖాతా తెరవలేదు. అమ్‌ఆద్మీ పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్ (న్యూఢిల్లీ), మనీష్ సిసోడియా (జంగ్‌పురా), సత్యేంద్ర జైన్ (షాకూర్ బస్తీ), సౌరబ్ భరద్వాజ్ (గ్రేటర్ కైలాస్) సహా పలువురు మంత్రులు పరాజయం పాలయ్యారు. విజయం సాధించిన ప్రముఖుల్లో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ (బీజేపీ-న్యూఢిల్లీ), అతిషి (అమ్‌ఆద్మీ-కల్కాజీ), కైలాస్ గహ్లోట్ (బీజేపీ-బిజ్వాసన్), తర్వీందర్ సింగ్ మార్వా (బీజేపీ-జంగ్‌పురా) ఉన్నారు. రాజధానిలోని అన్ని ప్రాంతాల్లోనూ ఆప్ ఓటు బ్యాంకుకు గండిపడింది. న్యూఢిల్లీ, పశ్చిమ ఢిల్లీలో పార్టీ బాగా దెబ్బతిన్నది. అయితే పేదలు అధికంగా నివసించే స్థానాల్లో ఆప్ ఓటు బ్యాంక్ చెక్కు చెదరలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆయా స్థానాల్లో ఆ పార్టీకి 48.5 శాతం ఓట్లు పడ్డాయి. మరోవైపు సంపన్నులు నివసించే నియోజకవర్గాల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలకు 52.6 శాతం ఓట్లు పడడం గమనార్హం. మొత్తంగా చూస్తే బీజేపీ, దాని భాగస్వామ్య పార్టీలకు

మిగతా 7లో..



# రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోండి

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వివిధ అంశాల్లో రావాల్సిన ఆర్థిక వనరులను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా అంశాలకు సంబంధించి రాసిన లేఖలను ఆమెకు అందజేశారు. వివిధ కార్పొరేషన్ల (ఎస్‌పీవీ) రుణ పునర్వ్యవస్థీకరణ కోసం ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 చెల్లింపును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014, విభాగం 94(2) ప్రకారం, వెనుకబడ్డ జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశంపై ఈ సందర్భంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రజాతీర్పును అంగీకరిస్తున్నా..

## ఢిల్లీ ఫలితాలపై రాహుల్ గాంధీ



హైదరాబాద్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పును అంగీకరిస్తున్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ వాసుల హక్కులను రక్షించేందుకు, ఢిల్లీ అభివృద్ధి కోసం, కాలుష్యం, అవినీతి, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఈ ఎన్నికల్లోనూ ఢిల్లీలో కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

# 'మోదీకి అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే..

## ఢిల్లీలో ప్రచారం చేసి కాంగ్రెసకు గుండుసున్నా తెచ్చిండు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డిది ఐరెన్ లెగ్ అని, ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా తెచ్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పతనాన్ని మహారాష్ట్రలో ప్రారంభించిన రేవంత్ రెడ్డి.. ఢిల్లీలో ముగించారని, రాబోయే రోజుల్లోనూ ఇదే పద్ధతి కొనసాగుతుందని విమర్శించారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో సిర్పూర్ కాగజ్‌నగర్, వికారాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ శనివారం వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భం గా ఢిల్లీ ఫలితాలపై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీకి, బీజేపీకి అతిపెద్ద కార్యకర్తగా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా రాహుల్ బీజేపీని గెలిపించి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని కేటీఆర్ అన్నారు. ప్రజలు తిట్టే తిట్లకు రేవంత్ కాకుండా వేరొకరైతే ఆత్మహత్య చేసుకునేవారని అన్నారు. ప్రజాశీర్వాదంతో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.

### కాంగ్రెస్ దగా ప్రజలకు అర్థమైంది

కాంగ్రెసకు ఓటేస్తే రైతుబంధుకు రామ్‌రామ్... అని నాడు కేసీఆర్ చేసిన హెచ్చరిక నిజమైందని కేటీఆర్ అన్నారు. ఏడాది తిరిగే సరికే కాంగ్రెస్ దగా నైజం ప్రజలకు అర్థమైందని చెప్పారు. వికారాబాద్‌లో పట్నం మహేందర్ రెడ్డి వెన్నుపోటు కారణంగానే మెతుకు ఆనంద్ ఓడిపోయాడని అన్నారు. ప్రజాపాలన అని చెప్పే రేవంత్.. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకే మైక్ ఇచ్చేందుకు వణికిపోతున్నారని కేటీఆర్ అన్నారు. ఇక, శతశాతం రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని గతంలో తాను చెప్పిన మాటకి ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 25 శాతం రుణమాఫీ కూడా జరగలేదని, రుణ మాఫీకి రూ. 49,500 కోట్లు కావాలని బ్యాంకర్ల సమావేశంలో చెప్పిన సీఎం... విలేకరుల సమావేశం లో రూ. 40 వేల కోట్లు అన్నారని, మంత్రివర్గ సమావేశంలో రూ. 31వేల కోట్లు అన్నారని గుర్తు చేశారు. అలాగే, అసెంబ్లీ బడ్జెట్‌లో రూ. 26వేల కోట్లు అన్నారని, మహబూబ్‌నగర్ సభలో రుణమాఫీ మొత్తం చేశానని రూ. 18 వేల కోట్లు ఇచ్చారని చెప్పారన్నారు. కానీ, ఇప్పటిదాకా రూ. 11 వేల కోట్లు కూడా ఖాతాలలో పడలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని కేటీఆర్ తెలిపారు.



# మల్లన్నసాగర్ నిర్వాసితులను ఆదుకోండి

### పునరావాస కాలనీలకు మహర్దశ పట్టిస్తానన్న మాట ఏమైంది?: హరీశ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



సిద్దిపేట జిల్లాలో నిర్మించిన కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులను ఆదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శనివారం సీఎంకు రాసిన లేఖలో నిర్వాసితుల తరఫున వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ని ర్వాసితులకు అండగా ఉ ంటానని ఆనాడు సీఎం రేవంత్ రెడ్డి ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిరాహార దీక్ష చేపట్టారని గుర్తుచేశారు. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిర్వాసితులు ఆయనపైనే ఆశలు పెట్టుకున్నారన్నారు. కాగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు మూసీ నదిలోకి గోదావరి జలాలను తరలించడానికి మల్లన్నసాగర్‌పై ఆధారపడ్డారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, దాంతో ప్రయోజనం లేదని సీఎం స్వయంగా విమర్శలు చేశారని, మరి అదే ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న మల్లన్న సాగర్ రిజర్వాయర్ నీళ్ల కోసం ఎందుకు తాపత్రయపడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పార్టీలో సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేపడుదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మన నాయకుడు రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ఓబిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి దిగాంబర్, వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, మాజీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి లవంగ ప్రమోద్, సెల్ అధ్యక్షుడు టి. రాజ్ గగన్, టౌన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆకుల మహేందర్, జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ సన్నీ గౌడ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి






నిజామాబాద్,కరీంనగర్,మెదక్,ఆదిలాబాద్ ఉమ్మడి జిలాల్లతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో శనివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26న ఉదయం 8 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు హన్మాండ్లు, వర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు పాల్గొన్నారు.

## రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రయోగ పరీక్షలు జరుగుతున్న విజేత జూనియర్ కళాశాల, ఉషోదయ జూనియర్ కళాశాల, విద్య వికాస్ జూనియర్ కళాశాల బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎడపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దిన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి పరిశీలించి సమీక్షించారు. ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో జియో ట్యాగింగ్ చేయాలని, కెమరాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుంచి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష పే చర్చ అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో గల ఆదర్శ హిందీ విద్యాలయ ఇంగ్లీష్, హిందీ మీడియం పదవ తరగతి విద్యార్థులపై పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రీత్యా పరీక్ష పే చర్చ సారాంశంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు క్లబ్ ఇన్చార్జి అధ్యక్షుడు జి. రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే జీవనంలో స్థిరపడాలని ఆలోచన లక్ష్యాలను ఏర్పరచుకొని దానికి తగిన విధంగా దశాభిశలను అధ్యాపకుల నుంచి నేర్చుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. తదనంతరం కార్యక్రమానికి విచ్చేసిన నిరుపమ్ ఫ్యూచర్ మైండ్ అధినేత ప్రముఖ ట్రైనర్ రాచకొండ చంద్రశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పదవ తరగతి పరీక్షలు జీవితంలో స్థిరపడాడనికే ఒక వారధి లాంటిదని, ఈ పరీక్షలలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి జీవనంలో ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. దీనికి సంబంధించి ఇంకా మిగిలి ఉన్న నలభై రోజులను ఏ విధంగా ఉపయోగించుకోవాలని అంశాల్ని వివరిస్తూ విద్యార్థులు చక్కటి పౌష్టికమైన ఆహారాన్ని తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇప్పటివరకు ఉపాధ్యాయులు బోధించిన అంశాలను క్షుణ్ణంగా రివిజన్ చేస్తూ ముందుకు వెళ్లాలని విద్యార్థి తలుచుకుంటే విజయం తమదేనని అన్నారు. వివిధ సబ్జెక్టులలో పట్టు ఎలా సాధించాలో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. తదనంతరం రోటరీ క్లబ్ సభ్యులు రాజస్థానీ శిక్ష సమితి సభ్యులు, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులను ఆశీర్వదిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ గంగారెడ్డి, శ్రీరాం సోని, శ్రీకాంత్ జవహర్, డాక్టర్ కొండ అమర్నాథ్, జుగల్ సోనీ, సుధీర్ గుప్తా, పాఠశాల హెచ్ఎం ఆనంద్ ఉపాధ్యాయ, సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ కర్నాటి యాదగిరి జీవితం కమ్యూనిస్టులకు ఆదర్శం

### నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి సంతాప సభను పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో జరిగింది. ఈ సంతాప సభకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు, నిజాయితీ పరుడు, నిరాడంబరుడు, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపందా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన కామ్రేడ్ యాదగిరి కమ్యూనిస్టు శ్రేణులకు ఆదర్శమన్నారు. ఆయన మరణం పీడిత ప్రజలకు తీరని లోటన్నారు. అత్యంత త్యాగపూరిత జీవితం ఆయనద న్నారు. జీవితాంతం ఆదర్శంగా నిలిచి, మరణించిన తర్వాత కూడా తమ శరీరాన్ని, నేత్రాలను దానంచేశారన్నారు. కామ్రేడ్ యాదగిరన్న నిజామాబాద్ జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఆయన ఆశయాల సాధనలో చైతన్య స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాల నిర్మించాలన్నారు. అదే కామ్రేడ్ యాదగిరి అన్నకు నిజమైన నివాళి అని అన్నారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సాయన్న, సీఎల్సీ జిల్లా కార్యదర్శి అల్గోట్ రవీందర్, పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పార్టీ జిల్లా నాయకులు మురళి, నగర నాయకులు బీక్ సింగ్, విఠల్, లక్ష్మీ, లింగం, సాయిబాబా, గంగాధర్, రవి, నర్సక్క సునందక్క, మహిపాల్, గంగన్న, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గంగపుత్ర కమిటీ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి ఉత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భీష్మ ఏకాదశి పురస్కరించుకొని మన అర్సపల్లి మత్స్య శాఖ ఎఫ్ డి ఓ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా భీష్మ ఏకాదశి ఉత్సవాన్ని గంగ పుత్రులు నిజామాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాల మండలాల అధ్యక్షులు కార్యదర్శులు గంగపుత్రులు జిల్లా స్థాయిలో ఈ భీష్మ ఏకాదశి ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మన జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు, ఎఫ్ డి ఓ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తుంగిని సాయిలు, లీగల్ అడ్వైజర్ రవి, ప్రధాన కార్యదర్శి బాలగంగాధర్, ఉపాధ్యక్షులు మీసాల రవి, ప్రచార కార్యదర్శులు శ్రీనివాస్ కుమార్, డాక్టర్ మంగల్పాటి లింగం, గౌరవ అధ్యక్షులు కమ్మర్పల్లి బాలన్న, పల్లికొండ నరసన్న, ముఖ్య సలహాదారులు రెంజల్ ప్రెసిడెంట్ శంకర్, రమడోల్ల పోతన్న, ప్రమోటర్ సురకత్తుల పెద్దన్న, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్ది రాజు, నవీపేట మండల ప్రెసిడెంట్ చెట్టుకింద నారాయణ, వివిధ గ్రామాల నుంచి గంగపుత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా చింతకాని మండలంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవటం జరిగింది.సందర్భంగా బీజేపీ పార్టీ చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ గడ్డమీద బీజేపి జెండా ఎగరేయడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజులలో కూడా తెలంగాణ గడ్డమీద కాసేపు జెండా రెపరెపలాడుతుందని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు కుందం అనంతరెడ్డి, కొరిపల్లి శ్రీను, వందనం మాజీ సర్పంచ్ కోరిపల్లి సునీత , ఇమ్మడి సత్యనారాయణ, గోధ మంగయ్య, షేక్ సిద్ధిమియా దేశిన్ని గోపాలరావు, నరపోగు నరసింహారావు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి,బక్క సత్యమూర్తి,చింతాల నరేష్, చింతల కృష్ణ, మెట్టెల హేమంత్, వీరబాబు,వెంకటేష్, బీజేపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు కృషి చేద్దాం..




### డాక్టర్ వినయ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

పాఠశాల విద్యార్థులు,అంగన్వాడి చిన్నారులలో నులి పురుగుల నివారణకు కృషి చేద్దామని వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని రెంజల్, నీలాగ్రామాల హైస్కూలలో సమావేశం నిర్వహించి డాక్టర్ వినయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...ఎన్డీడీ ప్రోగ్రాం మల పదార్థంలో కలుషితమైన నేల ద్వారా వ్యాపించే నులి పురుగుల వలన రక్తహీనత,పోషకాహార లోపము, శారీరక మానసిక అభివృద్ధి బలహీనపడడం జరుగుతుందన్నారు.పాఠశాల,అంగన్వాడీ పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1-19 ఏళ్ల వారికి నివారణ మందులు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు 34, ప్రైవేటు పాఠశాలలు 8,అంగన్వాడి కేంద్రాలు 36 ఉండగా బాలురు 4111,బాలికలు 4229 మొత్తము 8340 ఉన్నారన్నారు.వీరికి ఆల్బెండొజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు ఇస్తారని, అంగన్వాడి కేంద్రాలలో 1-5 ఏళ్ళ పిల్లలందరికీ, బడి బయట పిల్లలను, కౌమరదశకు 1-19 పిల్లలకు ఆల్బెండొజోల్ అంగన్వాడి కార్యకర్తలు ఇస్తారన్నారు. పిల్లల వయసును బట్టి 1-2 ఏళ్ళ సగం, 2-19 పిల్లలకు 1ఆల్బెండొజోల్ మాత్రను నమిలి మింగించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కట్టా అంజనేయులు, పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సోమలింగంగౌడ్,వై.కిషోర్ కుమార్,విస్తీర్ణ అధికారులు చింతల శ్రావణ్ కుమార్,కరిపేరవీందర్,భీమయ్య,ఈశ్వర్,అనురాధ ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న రైతుల ఆందోళన..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




సూర్యాపేట - దేవరపల్లి జాతీయ రహదారి పై చింతకాని మండలము బస్వాపురం నుండి అల్లీపురం వరకు ఉన్న ప్రభుత్వ నక్ష దారి వద్ద అండర్ పాస్ ఇవ్వాలని రెండో రోజు కొనసాగుతున్న రైతుల ఆందోళన.ఈ కార్యక్రమం లో రైతుల తో పాటుగా, వివిధ పక్షాల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## దుబాయిలో స్పెషల్ టీ ఖరీదు కేవలం రూ. 1.14 లక్షలు

### వెండి కప్పులో బంగారం పూతతో గోల్డ్ కడక్ చాయ్

### టీ తాగిన తరువాత కప్పు తీసుకువెళ్లవచ్చంటున్న యాజమాన్యం

### దుబాయిలో భారత సంతతి వ్యాపారవేత్త రెస్టారెంట్‌లో ఆఫర్



దుబాయి : కప్పు టీ ఖరీదు మహా అయితే పదిహేను రూపాయలు. అదే కాస్త ఖరీదైన రెస్టారెంట్‌లో వందో, రెండు వందలో ఉంటుంది. స్టార్ హెూటళ్లలో వేలల్లో ఉంటుందేమో గాని దుబాయిలో మాత్రం కప్పు టీ రూ. 1.14 లక్షలు. అవును. అక్షరాలా లక్షా పద్నాలుగు వేల రూపాయలు మాత్రమేనట. ఇంత ఖరీదా? టీని బంగారంతో తయారు చేస్తున్నారా ఏమిటి అనుకుంటున్నారా? నిజమే. బంగారంతోనే తయారు చేస్తున్నారు. స్వచ్ఛమైన వెండితో తయారు చేసిన కప్పులో బంగారు పూత (24 క్యారట్ బంగారంతో టాపింగ్)తో ఈ టీని స్పెషల్‌గా సర్వ్ చేస్తారు. ఒక్కొక్క సిప్‌లో వేడి వేడి చాయ్‌తో పాటు బంగారాన్ని తాగేయవచ్చు. టీ తాగిన తరువాత కప్పును అక్కడే వదలివేయకుండా ఎంచక్కా ఇంటికి తెచ్చేసుకోవచ్చు. దుబాయిలోని బోహెూ కేఫ్ ఈ గోల్డ్ కడక్ చాయ్‌ను సర్వ్ చేస్తోంది. భారత సంతతికి చెందిన సుచేత శర్మ ఈ కేఫ్‌ను నడిపిస్తున్నారు. తమ కస్టమర్ల కోసం, వారి హెూదాకు తగినట్లుగా స్పెషల్‌గా ఈ టీని సర్వ్ చేస్తున్నామని సుచేత చెప్పారు. ఈ టీతో పాటు గోల్డ్ సూవెనీర్ కాఫీ (రూ. 1.09 లక్షలు) కూడా తమ కేఫ్‌లో అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు. కాగా, బోహెూ కేఫ్‌లో సర్వ్ చేసే ఈ స్పెషల్ టీని ఒక ఫుడ్ వ్లాగర్ వీడియో తీసి యూట్యూబ్‌లో పెట్టారు. దీనితో ఆ వీడియో వైరల్‌గా మారింది.

TIMES OF VARTHA (09-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/9/2025 5:43 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయండి

- పేదలను విద్యకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు
- విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా...?
- ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలి
- లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ముక్కు పిండి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరిక
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండి పడ్డారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఎమ్మెల్సీ కవిత గళమెత్తారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో సదుద్దేశంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందాలన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నదని ధ్వజమెత్తారు. రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తున్నదని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ మాత్రమే కాకుండా ఇతర స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ముక్కు పిండి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి ఎక్స్ రోడ్ చౌరస్తాలో పద్మాజివాడి బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం సాదించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నాయకులు దత్తారెడ్డి, సాయిరెడ్డి, శ్రవణ్ రావు, సాగర్, బాబు, ప్రశాంత్ రెడ్డి, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి,ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యునిస్టు దొబ్బల మురళి

**సీపీఐ రాష్టసమితి సభ్యులు జమ్ముల, కొండవర్తి**



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సీపీఐ సీనియర్ నాయకులు రాఘవాపురం గ్రామానికి చెందిన దొబ్బల మురళి రోడ్డు ప్రమాదంలో గురువారం రాత్రి మృతిచెంచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండవర్తి గోవిందరావు రాఘవాపురం చేరుకొని మురళీ మృత దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళి బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. కొదుమూరు, రాఘవాపురం గ్రామాల్లో శాఖ పునః నిర్మాణంలో మురళి పాత్ర ఎనలేనిదన్నారు. మురళి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మురళి కుమారులు శ్రీధర్, రమణలను ఒదార్చి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు కూచిపుడి రవి, మండల సహాయకార్యదర్శి అబ్బూరి మహేష్, నాయకులు కొల్లి సీతయ్య, దొబ్బల వెంగళరావు, అప్పారావు, లక్ష్మయ్య, బాబు, బాలాజీ, కొల్లి రవి, గోవిందరావు, ఆళ్ల రవీందర్, సింగా రపునత్యనారాయణ, నక్కనబోయిన కృష్ణ, నారపోగు నాగార్జున, చ లమల అనిల్, కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం ఉండండి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం**



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో సిపిఐ పార్టీ 15వ గ్రామ శాఖ మహాసభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు కామ్రేడ్ భాగం హేమంతరావు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మనతో కలిసి వచ్చే పార్టీలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని మన పార్టీ వార్డు సర్పంచి ఎంపిటిసి జడ్పిటిసిలలో మనం పోటీ చేయాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవిందరరావు సిపిఐ జిల్లా సభ్యులు దూసరి శ్రీరాములు సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గోగుల ఆదినారాయణ ,పెరిక ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి ,సహాయ కార్యదర్శిలు మట్టా రవి ,బాబీ మట్టా వెంకటరరావు, మట్టా నరేష్ ,షేక్ బాబు ,గురుముచ్చు అంతోని గోనుగుంట్ల వెంకన్న ,గోగుల వెంకన్న, షేక్ నాగుల మీరా, శ్రీలం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 19 మందితో నూతన కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సిపిఐ నేరడ గ్రామ శాఖ 19 మందిరితో నూతనంగా కమిటీఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ దస్తగిరి,సహాయ కార్యదర్శిలుగామట్టా రవి, కటిరాల మహేష్గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులుగా 16 మందిని ఎన్నుకున్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలు పరిష్కరిస్తాం

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చెస్తున్న ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని నిజామాబాద్ కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రైవేట్ ,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు . కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ఏర్పాటు చేస్తానని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు లెక్చరర్లు సిబ్బందికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రతతో పాటు ఆరోగ్య భద్రత కల్పిస్తామని అన్నారు. ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల విద్యార్థులలో సామర్థ్యం తగ్గిపోతుందని అన్నారు. ఇప్పటికే ఏడవ తరగతిలో ప్రభుత్వ వార్షిక పరీక్ష విధానం రద్దు చేయడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు .కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానంలో పదో తరగతి కాకుండా ఇంటర్మీడియట్ లో ప్రభుత్వం పరీక్షలు నిర్వహించే విధానం అమలు చేయడం వల్ల విద్యార్థులకు చదువు పట్ల బాధ్యత తగ్గుతుందన్నారు. ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు కనీసం రెండుసార్లు ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, సభాధ్యక్షులు టీపీసీసీ డెలిగేట్ గంగ శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శరత్ రెడ్డి ,దాము, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం, పట్టభద్రులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఢిల్లీలో విజయం సాధించిన సందర్భంగా ఇందూరు బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా ఇందూరు నగరం నిఖిల్ సాయి చౌరస్తా వద్ద బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగోళ్ళ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వమైన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని మట్టి కార్పించిన ఢిల్లీ ప్రజలకి, కార్యకర్తలకు పేరుపేరునా శుభాభివందనం తెలుపుతూ ఇంతటి విజయాన్ని కృషి చేసిన నరేంద్ర మోడీకి, కార్యకర్తలకు ఢిల్లీలో 48 సీట్ల పైచిలుకు బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అటు ఢిల్లీలో ఎదిగింది అరవింద్ కేజ్రీవాల్ తన అవినీతి సొమ్ముతో ఢిల్లీలో గెలవాలని ఆశించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు భంగపాటు తప్పక మానలేదు అతడు కూడా ఘోర ఓటమిపాలై అవినీతి పాల్పడిన ప్రతి నాయకున్ని ఓడించే సత్తా ప్రజలకు మాత్రమే ఉందన్నారు. మరొకసారి ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ అనేది దేశంలోనే అవినీతి లేని ప్రభుత్వంగా ప్రజల మనల్ని పొందింది 27 సంవత్సరాలు పైచిలుకు అధికారం లేక ఢిల్లీలో ప్రజలు పక్షాన కొట్లాడినందుకు బ్రహ్మరథం పట్టారు ఢిల్లీ ప్రజలు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ జరగబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా బిజెపి సత్తా చాటుతుందన్నారు. కార్యకర్తలలో మరింత జోష్ పెరిగిందని సందర్భంగా తెలియజేస్తున్నాం దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన కూడా ప్రజలు బీజేపీ వైపు ఉన్నరు అని రుజువు చేశారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కనికి సిద్ధంగా ఉన్నారు. ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ఒకటి కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ని 1సంవత్సర కాలంలోనే తెలంగాణలో వ్యతిరేకత వచ్చింది ప్రజలను అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓడించనికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు అని పదే పదే అనే రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో అదే గాడిద గుడ్డు 0 సున్నాను ప్రజలు ఇచ్చారని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10న రామాలయ వార్షికోత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం తృతీయ వార్షికోత్సవాన్ని ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేడుకల కోసం ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా అభిషేకం, గణపతి పూజ ,పుణ్యావచనం, సర్వతోభద్ర మండపరాధన, నవగ్రహ మండపరాధన, ప్రధాన దేవత ఆరాధన, హెూమం, నిర్వహిస్తామని పేర్కొన్నారు

## బాన్సువాడలో క్లస్టర్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్ 2025

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన క్లస్టర్ ఆఫ్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్ 2025 మూడు రోజులపాటు యువత ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడడం జరిగింది. ఈ పోటీల్లో వాలీబాల్ లో ఎస్ ఆర్ ఎన్ కె విజయం సాధించారు. కబడ్డీ లో ఎస్ఎస్ఎల్, నర్సింగ్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారు. పరుగు పందాల్లో నర్సింగ్ ,ఎస్ ఆర్ ఎన్ కె కళాశాల విద్యార్థులు విజయం సాధించారు. బ్యాడ్మింటన్ బాయ్స్ లో ఎస్ ఆర్ ఎన్ కె విద్యార్థులు విజయం సాధించారు. విజేతలు అందరికీ ప్రశంస పత్రాలను మెమొంటోస్ ను అందజేయడం జరిగింది. జిల్లా స్థాయి పోటీ లు త్వరలో జరుగుతాయి వాటికి సిద్ధంగా ఉండాలని నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ అన్నారు. కార్యక్రమంలో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జ్ చిరంజీవి, ఎన్సిసి ఇంచార్జ్ కృష్ణ రాథోడ్ ,వినయ్, భగవాన్ సుధాకర్ ,అలీచో తదితరులు పాల్గొన్నారు..

## మోస్రా లో 25 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత..

**నిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మ ఆదేశాలతో..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున పిడిఎఫ్ అక్రమ ర వాణా జోరుగా సాగుతుంది. కొంతమంది రైస్ మిల్లు యజమానులు, మరి కొంతమంది దళారులు పిడిఎఫ్ బియ్యం దందా సాగిస్తున్నారు. పేదలకు దక్కవలసిన బియ్యాన్ని కొంతమంది దళారులు మింగేస్తున్నారు. పేదవాడి వద్ద 1400 క్వింటాల్ బియ్యం కొనుగోలు చేసి బయట మార్కెట్లో మూడు వేల రూపాయల నుంచి రూ.4 వేల వరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టవలసిన పౌర సరఫరాల శాఖ అధికారులు రైస్ మిల్లుల యజమానులతో కుమ్మక్కై పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో రెండుసార్లు పిడిఎఫ్ పెద్ద ఎత్తున పట్టుబడ్డప్పటికీ అదే రైస్ మిల్కు సంబంధిత శాఖ అధికారులు ధాన్యం ఇవ్వడం విమర్శలకు తావిస్తుంది. అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లులను సీజ్ చేయాల్సి ఉండగా ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున పిడిఎఫ్ బియ్యం దందా సాగిస్తున్నారు పలుమార్లు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నప్పటికీ, అక్రమ పిడిఎఫ్ బియ్యం దందా విచ్చడివిడిగా కొనసాగుతుంది. తాజాగా శనివారంనిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మహెూఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని, మోస్రా గ్రామం నందు పిడిఎస్ బియ్యం 25 క్వింటలు స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం వర్ని పోలీస్ స్టేషన్ అప్పగించారు.



since: 2007

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com

జనరల్ న్యూస్

GENERAL NEWS

ఆదివారం,
09-02-2025

4


# అధికారులకు త్వరితగతిన పిఆర్పి చెల్లించాలి

### సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బొగ్గు గనుల్లో పని చేస్తున్న అధికారులందరికీ జీతంలో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పి) 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కోలిండియాలో జూన్,2024లో చెల్లించబడినప్పటికీ, సింగరేణిలో ఇప్పటివరకు చెల్లింపు చేయకపోవడం పట్ల అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, త్వరగా సింగరేణిలో పనిచేసే అధికారులకు పిఆర్పి చెల్లింపునకు ఏర్పాటు చేయాలని సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సీఎంఓఏఐ కార్యవర్గ సభ్యులు నిర్వహించిన సమావేశంలో పలుఅంశాలపై ఏరియా జిఎం జి దేవేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ, నవంబర్ 25, 2024న అధికారుల సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. అదేవిధంగా సింగరేణి భవిష్యత్తు, పురోభివృద్ధికి ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్యసాధనకు నిర్దేశకత్వం చేసే అతి ముఖ్యమైన ఫంక్షనల్ డైరెక్టర్ల విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి స్థితి తొలిగేలా న్యాయమైన నిర్ణయం తీసుకొని, సింగరేణి పురోభివృద్ధికి, సింగరేణి పట్ల నిబద్ధతతో, నిజాయితీగా పని చేయు అధికారులకు భరోసా ఇస్తూ, లక్ష్య సాధన దిశగా పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు 2 డి నాగవర్ధన్, జాయింట్ కార్యదర్శి 1 నరేష్, జాయింట్ కార్యదర్శి 2 కె రవి, జాయింట్ కోశాధికారి ఎం సంతోష్, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయ్యి

### ఎంసిపిఐయు ఆధ్వర్యంలో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మొండి చెయ్యి పెట్టిందని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు ఆరోపించారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎంసిపిఐయు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రం ప్రవేశపెట్టిన 50 లక్షల 65 కోట్ల రూపాయల బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి కనీసం కేటాయింపులు లేకపోవడం అన్యాయమని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా, దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటు అన్నారు. ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ను తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కోసమే బడ్జెట్ అన్నట్లుగా బడ్జెట్ ను ప్రవేశపెట్టి, రైతులను, కూలీలను, కార్మికులను, మహిళలను, సామాజిక తరగతులు విస్మరించారని ఆరోపించారు. కనీసం గతంలో కేటాయించిన విధంగా సైతం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా, కోతలు విధించి, ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా, దోపిడి వర్గాల పాలకులుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరూపించుకుందని ఎద్దేవా చేశారు. దేశానికి వెన్ను ముక్కైనా వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి, సబ్సిడీలు తగ్గించారని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్లో కోత విధించారని విమర్శించారు. ధరలను నియంత్రణకు బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. ఈ బడ్జెట్ పేదలపై భారాలు, కార్పొరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉందని ఎద్దేవా చేశారు. ఒకవైపు రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపు లేకుండా తీరని అన్యాయానికి వివక్షత గురి చేశారని, రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీ లు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒరిగింది ఏమీ లేదన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదని, ఇలాంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి, రాష్ట్ర అభివృద్ధికి, వివిధ తరగతుల వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాటాలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, తొగరి రాహుల్, ధోనే కృష్ణ, ఆకాష్, రవి లు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని రక్షించుకోవాలి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




సనాతన ధర్మాన్ని హిందువులు రక్షించుకోవాలని దేవాలయాల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు కమలానంద భారతి స్వామీజీ పేర్కొన్నారు. శనివారం రాత్రి బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని శంభు దేవుని ఆలయం నుంచి రామాలయం వరకు టార్చ్ లైట్ ర్యాలీని నిర్వహించారు. హిందువులు సంఘటితంగా ఉండి దేవాలయాల ఆస్తులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారం లింగేశ్వర ఆశ్రమం పీఠాధిపతులు తపస్వి, బాలయోగి,, శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ జి, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రసాద్, సుబ్రహ్మణ్యస్వామి, జనార్ధన్, నగేష్, తదితరులు, పాల్గొన్నారు.




## ఉత్తునూర్‌లో బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబురాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామశాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిం చడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఢిల్లీ పలితాలే తెలంగాణలో పునరవృత మైతాయన్నారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బీజేపీ విజయోత్సవ సంబరాలు..

### ఢిల్లీ మాదే రేపు గల్లి మాదే అంటున్న బిజెపి నేతలు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా కూకట్ పల్లీ బిజెపి కార్యాలయం వద్ద విజయోత్సవ సంబరాలు కూకట్ పల్లీ డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునపల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేశారు, కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించన అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునపల్లి సూర్యరావు మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తరువాత డిల్లి ఎన్నికలలో 48 సీట్లలను గెలిచిన సందర్భంగా కూకట్ పల్లీ గల్లిలలో సంబరాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అవినీతి నిర్మూలనే ఎజెండాగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్ తన ఆప్ పార్టీ, అవినీతి రాజకీయాలతో ఢిల్లీ ప్రజలను మోసం చేసి పది సంవత్సరాలు అధికార దాహంతో అవినీతి సంపదే లక్ష్యంగా పెట్టుకుని లక్షల కోట్ల ప్రజల సొమ్మును దోచుకుని విలాసవంతమైన జీవనాన్ని గడుపుతూ, లిక్కర్ స్కాం, మత ఘర్షణలు , కాలుష్య నివారణకై చర్యలు తీసుకోకపోవడం ఇలా రోజుకు ఒక సమస్యలో ఆప్ నేతలు ముడి పడడంతో డిల్లి ప్రజలు విసిగిపోయి చెయ్యి గుర్తు పార్టీకి చేదు అనుభవాన్ని మిగిల్చి, చీపురు పార్టీని ఛీ కొట్టారు ఢిల్లీ ప్రజలు ఈసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో మేము కూడా భాగస్వామ్యులమని కమలానికి జై కొట్టి బిజెపిని పెద్దఎత్తున గెలిపించారని వారు తెలియజేశారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ఢిల్లీ ప్రజలు సరైన తీర్పునిచ్చారని దేశం నరేంద్ర మోడీ చేతుల్లో సుభిక్షంగా సురక్షితంగా ఉంటుందని అక్కడి ప్రజలు నమ్మారని అదే విధంగా ఆ యుగపురుషుని అడుగుజాడల్లో మేము సైతం అంటూ ఢిల్లీ ప్రజలు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, గురు ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు పిట్ల మనోహర్, ఆకుల రాము, నర్సింగ్, కృష్ణప్రియ, శ్రీనివాస్, పండుగ రేణుక, శ్రీలత, దుర్గాప్రసాద్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, వీరన్ కుమార్, సంతోష్ గుప్తా, విశాల్, ఫణి, బాల కుమార్, భరత్, వినయ్, అనిల్ యాదవ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు...

## రుద్రూర్‌లో బిజెపి సంబరాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో శనివారం బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఢిల్లీలో బిజెపి విజయం నేపథ్యంలో మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పడిందని, బిజెపి పాలనలో ఢిల్లీ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రుద్రూర్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి కి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వర్ రావు ఆస్ట్రేలియా పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని తిరిగి ఇండియాకు చేరుకున్న సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సాయ గౌడ్, కామారెడ్డి బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు

## ఢిల్లిలో నేరవేరిన 27 ఏళ్ల కళ

### గుడుగుట్ల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



27 ఏళ్ల తర్వాత భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుంది..ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి ఢీల్లీలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ ఆగడాలను అరికట్టడానికి ముందుకు వచ్చిన ఢీల్లి ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.... నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలు బిజెపి ని గెలిపించాయని అదే ఢీల్లి ఎన్నికల సమయంలో పార్టీ గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూర్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద టపాసులు పేల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ.. భారతదేశం మొత్తం బిజెపి వైపు అలాగే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి వైపు చూస్తుందని దానికి నిదర్శనమే ఈరోజు ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలుపు అని తెలియజేశారు. ముఖ్యంగా ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆశయాలను భారతదేశం అభివృద్ధి మోడీ వలన సాధ్యమవుతుందని ఢిల్లీ ప్రజలు భావించి బిజెపికి అత్యధిక సీట్లు గెలిపించాలని త్వరలోనే భారతదేశం మొత్తం కాషాయ జెండాతో రెపరెపలాడుతుందని సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు జైపాల్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి అతెల్లి తిరుమలేష్ ,గణేష్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి ,బసవ, బీజేవైఎం జిల్లా కార్యవర్గ పైడి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,అమృత సిద్ధ రాములు ,భాను ,నవీన్ రామచంద్రం ,రంజిత్ యాదగిరి ,సుధాకర్ సభ్యులు రెడ్డి నరేందర్ రెడ్డి, లింగంపేటయాదగిరి గౌడ్ ,నర్సింలు, మెట్టు స్వామి, ముదాం శ్రీనివాస్, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి మున్నూరు కాపు సంఘం 2కు సిసి బెడ్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మున్నూరు కాపు సంఘం 2కు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సంఘంకు సీసీ పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు మెట్టు స్వామి, ఉపాధ్యక్షులు ముదాం శ్రీనివాస్, అనిత, సీనియర్ నాయకులు చిన్నోళ్ల శంకర్, రాజు, స్వామి గౌడ్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముదాం బాలరాజ్, లింగాల రవి, వెంకటి, దీపిచంద్ మున్నూరు కుల సంఘసభ్యులు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## కార్మికుల హక్కులకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలి

**ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు**

**మిట్టపల్లి వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి కార్మికుల హక్కుల సాధనకై రాజీలేని పోరాటలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకట స్వామి పిలుపునిచ్చారు. శనివారం ఏరియాలోని కాసీపేట 2 గనిపై యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన, యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు పని ప్రదేశాలలో సరైన పనిముట్లు, మెటీరియల్, సేఫ్టీ గ్లౌజులు, బూట్లు, డబుల్ స్టాప్ రేకులు లేక కార్మికులు అధిక పని భారంతో మానసిక వేదనకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ మైన్స్ రెగ్యులేషన్ ప్రకారంగా వర్క్ నామ్స్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. కాసిపేట 2 గనిలో బొగ్గు ట్రాన్స్ పోర్ట్ చేసే లారీలు సమయానికి అందుబాటు లేక డంపింగ్ చేయడం వల్ల బొగ్గు క్వాలిటీ, క్వాంటిటీ తగ్గి, సింగరేణికి నష్టం కలుగుతుందని, వెంటనే పై స్థాయి అధికారులు బొగ్గు ట్రాన్స్ పోర్ట్ విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో పై స్థాయి డైరెక్టర్లు లేక కార్మిక సమస్యలపై డైరెక్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహించలేకపోతున్నారని, దీనితో అనేక సమస్యలు పేరుకు పోతున్నాయని, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోవడం వలన డైరెక్టర్లు, సీఎండి లను నియమించే విషయంలో ఆలస్యం జరుగుతుందని, వెంటనే డైరెక్టర్లను, పూర్తిస్థాయి సిఎండి ని నియమించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక విధివిధానాలపై కార్మికుల హక్కుల కోసం రాను న్న రోజుల్లో సింగరేణి వ్యాప్తంగా సేవ్ సింగరేణి నినాదంతో కార్మికులందరి చైతన్యపరిచి, రాజకీయ జోక్యాన్ని అడ్డుకుం టామన్నారు. అదేవిధంగా కొన్ని జాతీయ సంఘాలు అర్థం లేని తప్పుడు ఆరోపణలతో కార్మికులను అయోమయాన్ని గురి చేస్తూ, ఏఐటియుసిని కించపరిచే విధంగా మాట్లాడడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అనంతరం గనికి చెందిన 13 మంది ఉద్యోగులు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండవాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. యూనియన్ లో చేరిన వారిలో కె నాగమణి, ఎం ప్రత్యూష, జి శిరీష, పి రాజేశం, మెహతాబ్, నాగేంద్ర, నరేంద్ర, అమిత్, చంద్రశేఖర్, శ్రీనివాస్, తిరుపతి, వంశీ, శేఖర్ యాదవ్ లు కలరు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పిట్ ఉపాధ్యక్షులు కొండపల్లి నర్సయ్య, అసిస్టెంట్ పిట్



కార్యదర్శి బొద్దుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు జోగు కేతన్, రాజ కొమురయ్య, రాయలింగు, వేణుగోపాల్, సాగర్, నీలయ్య, నర్సిరెడ్డి, తిరుపతి, సురుమల్ల వినయ్ కుమార్, దేవుళ్లపల్లి శ్రీనివాస్, రత్నం నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**మహిళ లకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ టి మహేశ్వరి శ్రీహరి తో బేగంపేట్ డివిజన్ ఎరుకల బస్తి లో కమ్యూనిటీ హాల్ పనులు పరిశీలించి పనులు పూర్తి అయినందున కమ్యూనిటీ హాల్ ని స్థానికులకు అప్పగించారు. అనంతరం ప్రకాష్ నగర్ రోడ్డు పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఖార్డు సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, మంజులత ఆధ్వర్యంలో బ్రాహ్మణవాడి రామానంద మెమోరియల్ సెంటర్‌లో 40 మంది మహిళలకు శిక్షణా కేంద్రం లో శిక్షణ పూర్తి అయిన వారి కి కుట్టు మెషిన్స్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ వాణి దేవి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రములో డివిజన్ అధ్యక్షుడు పి సురేష్ కుమార్ యాదవ్ , నరేష్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు

## ఫ్యూర్ ఓ నేచురల్ 50వ స్టోర్‌ను ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూర్ ఓ నేచురల్ 50 వ స్టోర్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఫ్యూర్ ఓ నేచురల్ 50 వ స్టోర్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు స్టోర్ ను తీర్చిదిద్దడం జరిగినది అని, స్వచ్ఛమైన, నాణ్యమైన,రుచికరమైన పండ్లు ,కూరగాయలను వినియోగదారులకు అందివ్వడం ఫ్యూర్ ఓ నేచురల్ ప్రత్యేకత అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, సాంబయ్య, చంద్రమోహన్ సాగర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఉద్యోగంలో తప్పవు ఒత్తిడిలు సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

**డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రతి ఉద్యోగంలో ఒత్తిడిలు సహజంగా ఉంటాయని, పోలీసు ఉద్యోగుల అవి సహజమని, పోలీసు ఉద్యోగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని, ముందు కు వెళ్లాలని డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్లో మంచిర్యాలకు చెందిన టచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం పోలీసులకు కార్డియాలజీ స్క్రీనింగ్ కి సంబంధించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్, మంచిర్యాల ఏసిపి రత్నపురపు ప్రకాష్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, పోలీసులు పిల్లల్ని, కుటుంబ సభ్యులను కాపాడుకుంటూ, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఆలోచన పద్ధతులు, అలవాట్లు మార్చుకొని, ఆర్థిక స్తోమతకు తగ్గట్టుగా జీవితాన్ని సంతోషంగా గడపాలని సూచించారు. గుండెకు, ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల సొంత వైద్యం చేసుకోరాదన్నారు. ఈ శిబిరంలో ప్రతిరోజు 20 మందికి చొప్పున దాదాపు 500 మంది పోలీస్ సిబ్బందికి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనునట్లు తెలిపారు. అనంతరం టచ్ ఆసుపత్రి కార్డియాలజీస్ట్ రాజేష్ బుర్కండే గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టచ్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ తిరుమల్ రావు, డాక్టర్ వికాస్, డాక్టర్ సుమన్, సిఈఓ రాజ్ పాల్, మేనేజింగ్ డైరెక్టర్ మాటేటి శ్రీనివాస్, డైరెక్టర్లు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, జాన్కర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, పోలీస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**కోమటిరెడ్డి రాజగోపాలురెడ్డి సహకారంతో**

## పుట్టపాకలో సిసి రోడ్లు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలో కోమటిరెడ్డి రాజగోపాలురెడ్డి సహకారంతో పుట్టపాక గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు సిసి రోడ్లు ప్రారంభించారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, జెల్లా మార్కండేయ, కానుగుల యాదయ్య,గంజి వెంకటేశం, దేప ప్రతాపరెడ్డి, పిట్ట కృష్ణ,దేప దామోదర్ రెడ్డి,ేవ ప్రవీణ్ రెడ్డి, పెంబల్ల కృష్ణ, బండారు దేవయ్య, పగిడిమర్రి భావనాఋషి, బొల్లపల్లి లక్ష్మణ్, బడుగు శంకరయ్య,జోకు స్వామి,గంజి కోటీశ్వర్,దామర్ల వాసు,చిట్టిప్రోలు రమేష్, దోర్నాల నర్సింగ్, పానుగంటి క్రాంతి, కానుగుల రాజు, కర్నాటి ఉమా,చిట్టిప్రోలు నాగరాజు, తాడిపర్తి వెంకటేశ్వర్లు,సిరిపోతు శ్రీనివాస్, గూడ యాదగిరి, సుక్క మారయ్య, గజం భద్రయ్య, పగిడిమర్రి చంద్రమౌళి, పున్న కిరణ్,గుజ్జరి కృష్ణయ్య, బొల్లపల్లి బగవంత, గుజ్జరి శంకర్,తదితరులు పాల్గొన్నారు

## పుట్టపాక గ్రామానికి చెందిన నక్క విజయ్ కుటుంబాన్ని పరామర్శ

**బీజేపీ మండల నాయకులు బండమీది కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

పుట్టపాక గ్రామానికి చెందిన నక్క విజయ్ కుటుంబాన్ని పరామర్శించి బీజేపీ మండల నాయకులు బండమీది కిరణ్ కుమార్ వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకుని అతని తల్లిదండ్రులకు రూ.5000 ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు నేలికంటి శ్రీశైలం బండమీది రాజు ఈదుల రాకేష్ కొలను నరేష్ ఆదేపు పరుశరాం బండమీది రాఘవేంద్ర మేకల గణేష్ సింగపంగ చిన్నా తదితరులు పాల్గొన్నారు



## గాజు గ్లాసు గుర్తుకి గుర్తింపు నిస్తూ ఉత్తర్వులు జారీ...

**జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తు తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన శుభ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కష్టపడి పని చేసిన జనసేన కార్యకర్తలకు ,వీర మహిళలకి, నాయకులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు , జన సైనికులకు, వీర మహిళలకు మన జనసేన పార్టీ సిద్ధాంతాలను గాజు గ్లాస్ గుర్తుని ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచనలు ఇచ్చారు.

## రఘునాథపురంలో ఘనంగా భీష్మ ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన



టైమ్స్ ఆఫ్ వార్త - రాజపేట రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం మర్కుకు శ్రీ పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ జప యజ్ఞం పురస్కరించుకొని శనివారం భీష్మ ఏకా దశి పర్వదినం సందర్భంగా గ్రామంలో నగర సంకీర్తన భగత్సేవా సమాజం శాఖ ఆధ్వ ర్యం లో అత్యంత వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు హరే రామ హరే కృష్ణ నామ మహా మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ గౌడ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తెలంగాణ గౌడ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం క్యాలెండర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి డివిజన్ అధ్యక్షులు తో పాటు జిల్లా కమిటీ సభ్యులు గౌడ సంఘం నాయకులు గుండగాని రాములు గౌడ్,పులుసు వెంకటనారాయణ గౌడ్, పులుసు వెంకన్న, తోట్ల సుధాకర్, గోపగాని వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



ఇటీవల అన్నారం గ్రామానికి చెందిన తండా రాజయ్య అకస్మాత్తుగా తాటి చెట్టు పై నుండి జారిపడి అక్కడికక్కడే మరణించిన విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా గౌడ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆ కుటుంబాన్ని కి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయలు అందజేశారు.అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్ వి హాస్పిటల్ యాజమాన్యం 10 వేల రూపాయలు అందజే యడం జరిగింది .ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ రామ్మూర్తి చిత్తలూరు యాదగిరి తో పాటు జిల్ జిల్లా కమిటీ మెంబర్లు తుంగతుర్తి డివిజన్ కమిటీ మెంబర్లు గౌడ సంఘం నాయకులు గుండ గాని రాములు గౌడ్, పులుసు వెంకట నారాయణ గౌడ్, పులుసు వెంకన్న గౌడ్,గోపగాని వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
09-02-2025
6

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, శాసనమండలి సభ్యుల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలను జిల్లాలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తదనగుణంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల జాబితా తయారు చేయాలని, పోలింగ్ పర్సనల్, సెక్టార్ అధికారులకు డిస్పాచ్ అండ్ రిసెప్షన్ శిక్షణ అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసీవింగ్ కౌంటర్, అనౌన్స్మెంట్ స్టేజ్ 1 క్రింద ఆర్ఓ, ఏఆర్ఓ , స్టేజ్ 2 లో ఆర్ఓ లను త్వరగా నియమించాలని, ఫిబ్రవరి 10న ఉదయం స్టేజ్ 1 ఆర్ఓ, ఏఆర్ఓ లకు, మధ్యాహ్నం స్టేజ్ 2 ఆర్ఓ లకు మాస్టర్ ట్రైనర్ల తో తమకు కేటాయించిన విధుల నిర్వహణపై శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ పర్సనల్ (పిఓ, ఏపీఓ) లకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తయిందని, వారికి కేటాయించిన మండలాలలో బ్యాచ్ లుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల సహాయంతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. సంబందిత తహశీల్దార్, మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోనే ఉండేలా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, పారిశుధ్యం, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్య సరి చూసుకోవాలని, మరమ్మతులు, పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 15లోగా అధికారులు, సిబ్బంది శిక్షణ కార్యక్రమం మండల కేంద్రాలలో మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో పూర్తి చేయాలన్నారు. రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, కమ్యూనికేషన్ ప్లాన్ లో భాగంగా పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహశీల్దార్, రాజస్వ మండల అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఇతర అధికారుల కాంటాక్ట్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సైతం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ఆర్ఓ, ఏఆర్ఓ ల జాబితా సిద్ధంగా ఉందన్నారు. నోటిఫికేషన్ విడుదల తర్వాత సంబంధిత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమావేశాలు నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు

**అన్నదానాలు రక్త దాన శిబిరాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు డ్రెస్సులు పెన్నులను పంపిణీ చేశారు. వివిధ ఆస్పత్రుల వద్ద రోగులకు పేద వర్గాలకు ఆహార పొట్లాలను పంచారు ప్రతి చౌరస్తాలో రక్తదాన శిబిరాలను నిర్వహించారు.రైతు బజార్ లలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండల గ్రామ పట్టణ నాయకులతోపాటు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు మాజీ చైర్మన్లు నాయకులు తదితరులు పోటీపడి కార్యక్రమాలు నిర్వహించారు.

## రాష్ట్ర బీసీ అధ్యాపకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ అధ్యాపకుల సంఘం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, నాగరాజు, శివకుమార్, యాద గౌడ్, శ్రీనివాసరావు, గంగాధర్, స్వరూప్ ,రమేష్ రావు, సత్యనారాయణ, జలీల్, శివకుమార్, రజాక్, కార్తీక్ , హఫీజ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ విజయంతో బీజేపీ శ్రేణుల సంబురాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడగా ఢిల్లీ ప్రజలు అవినీతి ఆప్ ప్రభుత్వాన్ని మట్టి కరిపించి, బీజేపీ పార్టీకి ఘన అందించడంతో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సారథ్యంలో ఢిల్లీలో బీజేపీ పార్టీ 27 ఏండ్ల తరువాత అధికారంలోకి రావడం సంతోషకరమన్నారు. గత 10 సంవత్సరాలుగా ఢిల్లీలో కొనసాగుతున్న అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. గతంలో జరిగిన మహారాష్ట్ర, హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పిన, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి రాలేదని, ఢిల్లీ ఎన్నికల్లో మరొకసారి ఖాతా తెరవకుండా కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న దేశ అభివృద్ధిని చూసి ఢిల్లీ ప్రజలు బీజేపీ పార్టీకి అధికారం కట్టబెట్టారని తెలిపారు. మోడీ నేతృత్వంలో త్వరలో తెలంగాణలో సైతం బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్, పట్టి వెంకటకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, తుల ఆంజనేయులు, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, ముదాం మల్లేష్, బోయిని హరికృష్ణ, పల్లి రాకేష్, బింగి సత్యనారాయణ, ఆవిడపు రాజబాబు, నాగుల రాజన్న, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, తరుణ్, కెమెర అర్జున్, రాజమౌళి, అనిల్ లు పాల్గొన్నారు.

## లాసెట్, ఇసెట్ షెడ్యూల్ విడుదల

**మార్చి 1 నుంచి లాసెట్, మార్చి 3 నుంచి ఇసెట్ దరఖాస్తులు**

హైదరాబాద్ : రాష్ట్రంలో న్యాయ విద్యలో ప్రవేశాలకు నిర్వహించే టిజిలాసెట్, పిజిఎల్సెట్, లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. లాసెట్, ఇసెట్ నిర్వహణకు శనివారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఆయా సెట్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయా సెట్ల షెడ్యూల్ను ప్రకటించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఒయు వైస్ ఛాన్సలర్ మొలుగరం కుమార్, లాసెట్ కన్వీనర్ విజయలక్ష్మి, ఇసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. లాసెట్, ఇసెట్ ప్రవేశ పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది.లాసెట్ పరీక్షకు ఈనెల 25వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 1 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ. జూన్ 6వ తేదీన ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2 వరకు మూడేళ్ల ఎల్ఎల్బి, సాయంత్రం 4 నుంచి 5.30 వరకు ఐదేళ్ల ఎల్ఎల్బి, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష జరుగనున్నది. అలాగే లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఇసెట్ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ఓటు ద్వారా గుణపాఠం చెబుతాం

**తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు కే సమ్మయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల యాజమాని డబ్బు కట్టల కార్పొరేట్ వ్యక్తి నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు కుడుక సమ్మయ్య హెచ్చరించారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల పట్టణా లలో పలు విద్యార్థి సంఘాలను, గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్టబద్దుల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల యాజమాని కార్పొరేట్ విద్యా వ్యవస్థలను స్థాపించి ఎందరో పేద మధ్యతరగతి అమాయకులైన విద్యార్థులు వారి తల్లిదండ్రు లకు మాయమాటలు చెప్పి వారి వద్ద నుంచి ఫీజుల రూపంలో రక్తాన్ని జలగల్ల తాగుతున్నారని విమర్శించారు. జిల్లాలో విద్యాసంస్థలను స్థాపించి చదువుల పేరిట డబ్బు కట్టలు వసూలు చేస్తూ విలాసవంత మైన జీవితాన్ని అనుభవిస్తున్నాడని మండిపడ్డారు. విద్యాసంస్థలను సేవారంగం లా కాకుండా వ్యాపారమయం చేశాడని, రాష్ట్రంలోనీ విద్యార్థుల నుండి దోచుకొని పక్క రాష్ట్రాలలో కార్పొరేట్ విద్యాసంస్థలను స్థాపించి అక్కడి అమాయకమైన విద్యార్థులను తన కార్పొరేట్ వలయంలో వేసుకొని ఫీజుల రూపంలో దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫీజుల పేరిట అక్రమంగా సంపాదించిన ధనాన్ని, తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని ఈ ఎన్నికల్లో విజ్ఞులైన పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రభుత్వ సంస్థలను నాశనం చేయడానికి కార్పొరేట్ విద్యా వ్యవస్థను స్థాపించాడని, ఎన్నికలు రావడంతో అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడపడానికి, ప్రభుత్వ సంస్థలు, విద్యారంగం అభివృద్ధికి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననడం సిగ్గుచేటని అన్నారు. తన కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏ ఒక్కరికి కూడా ఉచిత విద్యని అందించని, కనీసం ఫీజులో రాయితీ ఇవ్వని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులకు అందుబాటులో ఉండని వ్యక్తి కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయని వ్యక్తినీ తమ ఓటు ద్వారా ఓడించాలన్నారు. విద్యని వ్యాపారం చేసి విద్యార్థుల బంగారు జీవితాన్ని నాశనం చేసి రాజకీయాల్లోకి వచ్చి తన డబ్బు అహం చూపిస్తున్నారని ఇలాంటి వ్యక్తిని జిల్లాలో ప్రచారానికి రాకుండా అడ్డుకుంటామని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా చిత్తుచిత్తుగా ఒడగొట్టి తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు.

# పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ పాఠశాల స్థాపించి 30 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య ప్రతినిధి సిరిపురం సత్యనారాయణతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, తల్లిదండ్రులు పిల్లల దైనందిన ప్రవర్తనను గమనిస్తూ, వారి క్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కొరకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రపంచంలోనే మన దేశంలో పిల్లల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విద్యార్థులకు బాల్యం నుండి చదువుతో పాటు సామాజిక బాధ్యత, ఆటలు, కళలు ఇతర రంగాలలో వారికి గల ఆసక్తిని గుర్తించి, ఆయా రంగాలలో వారు రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు టీం వర్క్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలని, కలిసి పని చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ లేదని తెలియజేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదల, ఏకాగ్రత, ఇష్టంతో కృషి చేసి సాధించాలని, ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను తెలివితో ఎదుర్కోవాలని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్య అభ్యసించిన ఎంతో మంది ఎన్నో రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాలలో నిలిచారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట ప్రాంతంలో గల వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి, వంటశాల, భోజనం తయారీ విధానం, గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. శారీరక కార్యకలాపాలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంపై నెలవారి పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యాల సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి శ్రీహరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 09-02-2025
7

# మునగనూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన

## హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి, వారి కుటుంబ సభ్యులు..





టైమ్స్ ఆఫ్ వార్త – తుర్క యంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సంకల్పించిన గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్‌రెడ్డి యాదిరెడ్డి, యువ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డిలు, తమ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకుల స్వాగతం పలికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఆలయ నిర్మాణ కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. ప్రజల అభివృద్ధి ఏ ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తు, ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణం ద్వారా ప్రజల్లో దేవుడు పట్ల భక్తి కలిగించడమే గాక సమాజ శ్రేయస్సు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఉత్సాహంతో, భజనలు, మంగళ వాఇద్యాలతో ఆనందంగా కొనసాగింది, భక్తి పరవశంగా సాగింది. శంకుస్థాపన అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్త సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు,.



## ఘనంగా కూరాకుల వెంకయ్య వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



విద్యను అభ్యసించడం వలన సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చుని, కూరాకుల వెంకయ్యను ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని. మాజీ డిసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పేర్కొన్నారు.శనివారం కూరాకుల వెంకయ్య 21వ వర్ధంతి కార్యక్రమన్ని ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో హెచ్. ఎం. లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కూరాకుల వెంకయ్య విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కూరాకుల వెంకయ్యకు చదువు అంటే ఎంతో మక్కువ అని, ప్రతి సంవత్సరం ఆళ్లపాడు పాఠశాలలో పదవ తరగతి మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు కూరాకుల వెంకయ్య జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక విద్యార్థి కష్టపడి చదివి గ్రామానికి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు.ఈ కార్యక్రమం లో వరంగల్ రిటైర్డ్ ఏసిపి రవీందర్, ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఏ.ఎం.సి చైర్మన్ నాగలక్ష్మి, గుమ్మా రోశయ్య, మల్లూర్ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కమలం



(మొదటి పేజీ తరువాయి)..

కలిపి 45.8 శాతం ఓట్లు పోలయ్యాయని తెలుస్తోంది. ఆప్‌కు ఏ ప్రాంతంలోనూ 50 శాతం ఓట్లు రాలేదు. మొత్తంగా ఆ పార్టీకి 43.8 శాతం ఓట్లు లభించాయి. 6.4 శాతం ఓట్లతో కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైనప్పటికీ ఆప్ పరాజయానికి దోహదపడింది. ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే ఫలితాలు వేరుగా ఉండేవని గణాంకాలు రుజువు చేస్తున్నాయి.ఉదాహరణకు రాజీందర్‌నగర్‌లో ఆప్‌కు 45,440, కాంగ్రెస్‌కు 4,015 ఓట్లు వచ్చాయి. ఈ రెండు పార్టీలు కలిస్తే అక్కడ బీజేపీని సునాయాసంగా ఓడించి ఉండేవి. ఛాతర్‌పూర్‌లో ఆప్‌కు 74,230, కాంగ్రెస్‌కు 6,601 ఓట్లు వచ్చాయి. అక్కడ కూడా ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీని మట్టి కరిపించి ఉండేవి. సంగమ్ విహార్, కైలాష్, తిమర్‌పూర్ స్థానాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. బడ్లీ, నంగ్‌లారు జాట్ స్థానాల్లో కాంగ్రెస్‌కు గణనీయంగా ఓట్లు పడ్డాయి. బండ్లీలో ఆప్‌కు 35,668, కాంగ్రెస్‌కు 31,130 ఓట్లు వచ్చాయి. నంగ్‌లారు జాట్‌లో ఆప్‌కు 48,907, కాంగ్రెస్‌కు 31,918 ఓట్లు పోలయ్యాయి. రెండు పార్టీల మధ్య సయోధ్య కుదిరి ఉంటే ఇలాంటి స్థానాలన్నీ ఆప్ ఖాతాలోనే పడేవి. నరేలా, బిజ్వాసన్ వంటి స్థానాల్లో ఆప్, బీజేపీ మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటీ జరిగింది. ఆ స్థానాల్లో బీజేపీ స్వల్ప ఆధిక్యతలతో గట్టెక్కింది. అక్కడ కాంగ్రెస్‌కు లభించిన ఓట్లను కలుపుకుంటే ఆప్ తేలికగా విజయం సాధించేది. కాంగ్రెస్, ఆప్ కలిస్తే రాజీందర్ నగర్, చత్తాపూర్, సంగమ్ విహార్, గ్రేటర్ కైలాష్, నరేలా, తిమర్‌పూర్, బండ్లీ, నంగ్‌లారు జాట్, మాదీపూర్, బిజ్వాసన్, న్యూఢిల్లీ, జంగ్‌పురా, కస్తూర్బా నగర్,మాల్వియా నగర్, మె%ఎ%రౌలీ తిలోక్‌పురి వంటి ఖాతాలను గెలుచుకొని ఉండేవని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. 1993లో చివరిసారిగా బీజేపీ ఢిల్లీని పాలించింది. ఆ తర్వాత ఆ పార్టీకి రాజధానిలో విజయం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. మరోవైపు 2013లో తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్ మొదటిసారి ఓటమి చవిచూసింది. 1998–2013 మధ్య ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఓట్ల శాతాన్ని కొంతమేర పెంచుకోవడం ఒక్కటే ఆ పార్టీకి కొంత ఊరట కలిగిస్తోంది. ఢిల్లీలో ఓటమితో ఇప్పుడు ఆప్ కేవలం పంజాబ్‌లోనే అధికారంలో ఉంది. పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలని ఆశించిన కేజ్రీవాల్ ప్రయత్నాలు ఇప్పట్లో ఫలించేలా లేవు. ఎనికల్లో ఆప్‌కు మద్దతు తెలిపిన తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీకి కూడా ఫలితాలు నిరాశను కలిగించాయి.


## ఢిల్లీలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలే నిజమయ్యాయి

న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికలపై చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలే నిజమయ్యాయి. దేశ రాజధానిలో అధికార ఆప్‌పై బిజెపి ఆధిపత్యం సాధించింది. ఢిల్లీ శాసనసభలోని 70 సీట్లలో బిజెపి 48 సీట్లను కైవసంచేసుకోగా ఆప్ 22 సీట్లకు పరిమితం అయింది. కాంగ్రెస్ ఒక్క సీటూ గెలుచుకోలేకపోయింది. కీలక ఎగ్జిట్ పోల్స్‌లో వాస్తవ ఫలితాలకు బాగా దగ్గరగా ఉన్నవి ఏక్సిస్ మై ఇండియా అంచనాలే. బిజెపి 45 నుంచి 55 సీట్లు గెలుస్తుందని, ఆప్‌కు 15 నుంచి 25 సీట్లు రావచ్చునని ఏక్సిస్ మై ఇండియా సూచించింది. కాగా, టుడేస్ చాణక్య బిజెపికి 4557 సీట్లు, ఆప్‌కు 1325 సీట్లు సూచించింది. పీపుల్స్ ఇన్‌సైట్ ఎగ్జిట్ పోల్ బిజెపి, మి త్ర పక్షాలకు 40 నుంచి 44 సీట్లు వస్తాయని జోస్యం చెప్పగా ఆప్‌కు 25 నుంచి 29 సీట్లు రావచ్చునని సూచించింది.

# కీలకంకానున్న భువనగిరి జెడ్పీ చైర్మన్ పదవీ

- రాష్ట్ర సహాయ మంత్రి హెూదా ఉండటమే ప్రాముఖ్యత సంతరించుకుంటుంది
- ఈసారి భువనగిరి జెడ్పి చైర్మన్ పదవి బిసిలకే?
- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బిర్ల శంకరయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి





రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బిర్ల శంకరయ్య

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా ప్రాదేశిక పరిషత్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా కానున్నాయి. ఈ పదవి రాష్ట్ర క్యాబి నెట్ సహాయ మంత్రి హెూదా కలిగి ఉండటం ప్రత్యేక. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనంతరం మండల జిల్లా రాజకీయాలను ఉప్పునూతల పురుషోత్తరెడ్డి, చకిలం శ్రీనివాసరావులతో పాటు కే. జానారెడ్డి, గుప్త సుఖేందర్‌రెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, ఆర్.దామోదర్‌రెడ్డి, ఎలిమినేటి మాధవరెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాల ను వారి వారి స్థాయిలో శాసించేవారు. నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ ఎవరు కావాలన్నా వారి ఆశీస్సులు లేకుండా అయ్యేవారు కారు.

ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలో ఏర్పడ్డ 32 జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్‌లుగా టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వారే కాగలిగినారు. అరకొర జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుని చైర్మన్లు అయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే ప్రభుత్వ నిధులతో జిల్లా అభివృద్ధికి పాటు పాడుటమే గాక వాటి పర్యవేక్షణతో పాటు జిల్లా అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించడమే గాక సూచన లు చేసే అధి కారం కలిగి ఉంటారు. అంతేగాక ఈ పదవి రాష్ట్ర సహాయ మంత్రి హెూదా కలిగి ఉండటం విశేషం. గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా 2006లో కసిరెడ్డి నారా యణరెడ్డి తదనంతరం రామన్నపేటకు చెందిన ప్రసన్న లక్ష్మి, బాలు నాయకులు చైర్మన్ కావలి గారు.

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యస్తీకరణలో భాగంగా 2016 అక్టోబర్ 11న యాదాద్రి భువనగిరి జిల్లా ఆవిర్భవించింది. యాదాద్రి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు, 42 గ్రామాల గ్రామపంచాయ తీలు, 3712 వార్డులు 172 ఎంపీ టీసీలు, 17 జెడ్పిటిసిలు కలిగి ఉన్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు ప్రభుత్వం తీసుకునే నిర్ణ యాలపై యధావిధిగా ఉండబోతున్నాయా లేక మార్పులు చేర్పులు చోటు చేసుకోనున్నాయా వేచి చూడాల్సిందే. ఈ క్రమంలో ఆలేరు నియోజకవర్గంలో 8 జెడ్పిటిసిలు, నాలుగు జడ్పిటీసీలు, తుంగతుర్తికి చెందిన 2 జడ్పిటిసిలు, రామన్నపేట కు చెందిన ఒక జెడ్పిటిసి, మునుగోడు నియోజకవర్గంలో జడ్పిటిసి ప్రాదేశిక సభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్‌లకు జరిగిన ఎన్నికల్లో గాని యాదాద్రి భువనగిరి జిల్లా ఆవిర్భావం అనంతరం జరిగిన ఎన్నికల్లో అగ్రవర్ణాలకు చెందిన వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారని అందు కోసమే ఈ సంవత్సరం జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కీలకం కానున్నదని రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీసీ సంఘాల నాయకులు తెలుపుతున్నారు. ఆలేరు నియోజకవర్గంలో 8 మంది మెజార్టీ జడ్పిటిసి కలిగి ఉన్నారని భువనగిరి నియోజక వర్గంలో కేవలం నాడు నాలుగు జెడ్పిటిసి పదవులు ఉన్నాయని తుంగతుర్తి, రామన్నపేట, మునుగోడులో ఐదు జడ్పిటిసి పదవులు ఉండటం, ప్రభుత్వం భువనగిరి జిల్లా పరిషత్ అభ్యర్థి బీసీ అయితే పరిస్థితులు పోటాపోటీగా ఉన్నాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో బీసీల ప్రాధాన్యత పెరగటంతో ఈసారైనా జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఆలేరు నియోజక వర్గానికి కేటాయించాలని సర్పంచ్‌ల ఫోరంలో తీర్మానం చేయించడమే గాక ప్రభుత్వంతో కోరనున్నదని ఆయన తనను కలిసిన విలేకరులతో తెలిపారు. తాను తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన విద్యార్థి నాయకుడని అంతే గాక తాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంఏ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) ఎంఫిల్‌లో పట్టభద్రుడునని, అంతేగాక బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలంగా గ్రామాలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేయడమే గాక, కరోనా విపత్తులో అనేక కుటుంబాలకు ఆర్థిక సాయం చేసామని బీర్ల శంకరయ్య తెలిపారు. నెహ్రూ గాంధీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఫిలాసఫీ సంస్థ శాశ్వత సభ్యుడిగా కొనసాగుతున్నా నని తెలిపారు. ఐసోలేషన్ సెంటర్ సభ్యుడిగా పలు సేవా కార్యక్రమాలు నేటికీ వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. జరగబోయే ఎన్నికల్లో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలలో కలిగి ఉన్న 12 జెడ్పిటిసి ప్రాదేశిక నియోజకవర్గాలలో బీసీ రిజర్వేషన్ లేక జనరల్ స్థానం నుండి పోటీ చేసి విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తపరిచారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా సమగ్ర కుటుంబ సర్వే చేయడమే గాక అసెంబ్లీలో తీర్మానం జయించి గవర్నర్ అంగీకారం కోసం పంపడం చారిత్రాత్మకమన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు యువత, రాజకీయ ప్రాబల్యంతో జరగనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తే 'ముస్లిం బిసి' పదం తొలగిస్తాం

హైదరాబాద్: రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం బిసి అనే పదాన్ని రిజర్వేషన్ల కేటగిరి నుంచి తొలగిస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. బీసీలను అవమానిస్తూ గతం నుంచీ కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తోందని విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రణాళికలపై హైదరాబాద్ గోల్కొండ హెూటల్లో కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, బిజెపి జాతీ య ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరు ణ, ఎంపి రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయండ లేదని విమర్శించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగులు, నిరుద్యోగుల పట్ల వివక్ష, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసి బుజ్జగింపు రాజకీయలకు పాల్పడుతోందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999